# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 17 ఏప్రిల్, 2025 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

**యాదాద్రి జిల్లా అభివృద్ధికి కృషి**

# రోడ్లపై భద్రత ఏర్పాట్లతో ప్రాణాలు కాపాడుదాం

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** రోడ్లపై భద్రత ఏర్పాట్లను చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్‌లను వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా గుర్తించాలన్నారు. బుధవారం తన చాంబర్‌లో జిల్లా ఎస్‌పి కె నర్సింహాతో కలిసి రోడ్ల భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ఎన్‌హెచ్ 65పై 22 బ్లాక్ స్పాట్స్‌లను గుర్తించడం జరిగిందని, అక్కడ బ్లింకింగ్ లైట్స్, స్ట్రాంగ్ స్ట్రీప్స్, బారీకేడ్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని తగ్గించాలన్నారు. గతంలో ఎన్‌హెచ్ 365లో పోలుమళ్ళ, ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డులో రెండు బ్లాక్ స్పాట్స్, ఎన్‌హెచ్ 167 నేరేడుచర్ల నుండి కోదాడ వరకు 8 బ్లాక్ స్పాట్‌లను గుర్తించచి తగు భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరిన నేటికి ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 15రోజుల వ్యవధిలో భద్రత ఏర్పాట్లు చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్‌హెచ్ 365 కోదాడ, ఖమ్మం ఎఈ, ఎన్‌హెచ్ ఎఐలు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యంతో అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఖమ్మం సూర్యాపేట రహదారిపై చివ్వెంల మండలం అక్కలదేవిగూడెం వద్ద తహసీల్దార్, ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి, ఆర్అండ్‌బి అధికారులు రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారిపై లారీలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నిర్ధేశించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేసేలా చూడాలన్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదని అవి వెంటనే వినియోగంలో వచ్చేలా చూడాలన్నారు. జిల్లా ఎస్‌పి కె నర్సింహ మాట్లాడుతూ గత 3సంవత్సరాలుగా 500 మీటర్ల దూరంలో ఐదు ప్రమాదాలు జరిగితే దానిని బ్లాక్ స్పాట్‌గా గుర్తించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారుల అధికారులు బ్లాక్ స్పాట్‌లో తగిన భద్రత ఏర్పాటు చేయకపోవడంతో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఆర్‌టిసి వాహనాలు ప్రయాణికులను దింపేటప్పుడు ఎడమచేతివైపు ఇండికేటర్ లైట్ వేసి రోడ్డు దింపాలన్నారు. స్కూల్, కళాశాల బస్సులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా నడపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ వేణుమాధవరావు, డిటిఓ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ సీతారామయ్య, ఆప్కారీ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిఈఓ అశోక్, డిఐఈఓ భాను నాయక్‌తో పాటు జాతీయ రహదారుల అధికారుల పాల్గొన్నారు.




## భూభారతి ఆర్ఒఆర్ చట్టం ప్రతీ అధికారికి అవగాహన

**ప్రజాపక్షం/యాదాద్రి :** భూభారతి కొత్త ఆర్ఒఆర్ చట్టం ప్రతి ఒక్క రెవెన్యూ అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లాలోని తహశీల్దార్‌లు, డిప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి అనేది ఏమైనా భూ సమస్యలు ఉంటే సులభతరంగా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించవచ్చని అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రతి భూమి ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో రేపటి నుండి జరగబోయే అవగాహన సదస్సులు, క్యాంపులు ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించి వారి యొక్క భూ సమస్యలకు ఈ చట్టం సత్వర పరిష్కారం అవుతుందని తెలియజేయాలన్నారు. ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, కర పత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశంలో రైతులు, ప్రజల సమస్యలు తెలుసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారత్ ను ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





వివరాలు మెయిన్‌లో

### ప్రపంచ సుందరీమణుల రాకకు

## సర్వాంగ సుందరంగా పోచంపల్లి

### మిస్ వరల్డ్ పోటీదారుల రాకతో చేనేత ఇక్కత్ పరిశ్రమకు సరికొత్త ఊపు

### ఏర్పాట్ల పరిశీలనలో యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం అండ్ కల్చర్ సెక్రటరీ స్మితా సబర్వాల్




## రాష్ట్రస్థాయి ఆర్కిటెక్చర్ పోటీల్లో మోత్కూరు వాసి సిరి లాస్య ప్రథమ బహుమతి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆలయాలు సాంప్రదాయాలు విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జేబీఆర్ కాలేజీ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొయినాబాద్‌లో ఆర్కిటెక్చర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మోత్కూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ చక్రవర్తి కూతురు బొడ్డుపల్లి సిరి లాస్య రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నది వరల్ హెరిటేజ్ డే సందర్భంగా బుధవారం శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ దేవాలయాలు, సాంప్రదాయాలు విభాగంలో నిర్వహించిన పోటీల్లో సూర్యకిరణాలు నెలల ప్రకారం రాశుల మీద ప్రసరించే శ్రీవిద్య శంకర్ ఆలయ తయారు చేసే రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతులు గెలుచుకున్నది. అత్యద్భుతంగా సిరి లాస్య తయారుచేసిన శ్రీ విద్యా శంకర హిందూ దేవాలయ న్యాయ నిర్ణీతలను ప్రదర్శన కోసం వచ్చిన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకోవడం రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకోవడం పట్ల జేబీఆర్ కాలేజీ యజమాన్యం విద్యార్థులు సంతోష వ్యక్తం చేస్తూ సిరిలాసెను అభినందించారు.



## కొలనుపాకలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం

**ప్రజాపక్షం/యాదాద్రి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొలనుపాక గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి అధ్యక్షతన నిర్వహిచారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో భూ పోరాటం సర్వేనెంబర్ 8 ప్రభుత్వ భూమి మూడు ఎకరాలు అర్హులైన పేదలకు పంచాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనేకసార్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం, కానీ ప్రభుత్వం అర్హులైన పేదల పంచాలని అన్నారు. ప్రజల పక్షాన ఎర్ర జెండా పోరాటం ఉధృతత చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంపత్, సంధ్య భవాని, యాదమ్మ, నవీన్, రవి ఉపేందర్, ఎల్లమ్మ, లక్ష్మి శీను, సంధ్య, సరిత పాల్గొన్నారు.

## స్నేహితుడికి బాల్య మిత్రులు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని వర్టూరులో మిత్రునికి ఆర్థికంగా సహాయపడినటువంటి తోటి విద్యార్థులు. 2002/2003 ఆర్థిక సంవత్సరంలో చదువుకున్నటు వంటి తోటి మిత్రుడు పల్లె పరమేష్ సతీమణి పావని ఆనారోగ్యంతో ఇటీవల మరణించగా వారికి తోటి బాల్య మిత్రులు మిత్రుడి కుటుంబ సభ్యలను కలిసి పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, బొలగాని శ్రీధర్, మల్లిపెద్ది సంజీవరెడ్డి, వంగపల్లి దయాకర్, సూరపంగ శ్రీకాంత్, గాజుల భాను, భువనగిరి నర్సింగరావు, బొట్ల తిరుమలేష్, పల్లె మధు, మొగిలి పాక మధు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ముగిసిన బిల్డింగ్ ప్లానింగ్ శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినులకు బిల్డింగ్ ప్లాన్ సాఫ్ట్‌వేర్ పై రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్‌గా వచ్చిన హేమంత్‌కృష్ణ ప్రొగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతుల వల్ల విద్యార్థులకు బిల్డింగ్ ప్లానర్‌గా ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు డాక్టర్ జనార్ధన్, అధ్యాపకులు పాల్గొన్నారు



# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపురం మండలం పిఎసిఎస్ జిల్లాలోనే అగ్రగామిగా ఉందన్నారు. త్వరలో మండల కేంద్రంలో డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవంతో పాటు పిఎసిఎస్ భవనం పునర్నిర్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్ నాయక్, మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బొడ్డు పెల్లి



గాలయ్య, ముత్యాల అంజయ్య బానోత్ కిషన్ నాయక్, పారిజాత శంకర్ మండల రైతులు మాజీ ఎంపీపీ బుజ్జి, మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రేపు గుట్టలో బిఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశం



**-ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** ఈ నెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో జరిగే బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు జరిగే సన్నాహక సమావేశం నేడు యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో నిర్వహిస్తున్నట్లు బీఅర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ నాయకులు, గ్రామశాఖ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా ప్రతినిధులు, పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, మండల సెక్రటరి జనరల్ కసావు శ్రీనివాస్, జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, శిఖ శ్రీనివాస్, బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, సామాజిక స్పృహను, సేవాభావం కలిగి ఉండాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సినాప్స్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిసెట్ ఉచిత భోదనా తరగతులను ఎంఈవో బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత బోధనా తరగతులు, మహిళలకు ఆత్మరక్షణ కోసం మెళకువలు నేర్పించడానికి మిషన్ సాహసి, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు.




కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ గిరిధర్‌రెడ్డి, ఏబీవీపీ నాయకులు రాపాక సాయి, శివ, కీర్తి, మధుమోహన్, రాజు, అభి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమారి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారంలో మిల్లెట్స్, చిరుధాన్యాలు, ఆకుకూరలు, నువ్వులు, పల్లీలు, బెల్లం తీసుకున్నట్లయితే రక్తహీనతను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ లతీఫా, సుల్తానా, పద్మావతి, లక్ష్మీ, రజిని, స్వరూప, ఆర్‌పీ సుధా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం లింగరాజుపల్లిలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ గోలనుకొండ శోభ ఆధ్వర్యంలో పోషణ పక్షం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్వైజర్ గోద ధనమ్మ ,




సాధికారిక భార్గవి పాల్గొని మాట్లాడుతూ గర్భిణి అని తెలియగానే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు వచ్చే వరకు వేయి రోజుల్లో అదే గోల్డెన్ డేస్ అంటారని అన్నారు. సమావేశంలో అంగన్వాడి టీచర్లు సునీత, వసంత, బాల విజయ,కలమ్మ ,పుణ్యవతి, మహేశ్వరి ,శ్రీలత, పద్మావతి పాల్గొన్నారు.





## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** రైతులు వరి దాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆమే బుధవారం మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి, దిలావర్పూర్, కాటేపల్లి, కొండాపూర్, కదిరి గూడెం గ్రామాలలో ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, మోటకొండూరు ఎంపిడిఒ ఇందిర, ఎపిఎం సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

## కూలీల కొలతల ప్రకారం వేతనం



**ప్రజాపక్షం/మునగాల:** ఉపాధిహామీ కూలీలు కొలతల ప్రకారం పని చేసిన తగిన వేతనం పొందాలని మండల ఎపీవో శైలజ అన్నారు. బుధవారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని గ్రామానికి అనుకున్న ఉన్న వీధిలో కంపచెట్లు పేరుకపోయిన ప్రదేశంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం మస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు ఒకరు బదులు మరొకరు రాకూడదని, తప్పని సరిగా పనికి తగిన వేతనం పొందాలని సూచించారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి రెడ్డి సులోచన, ఉపాధిహామీ మేట్లు సురేష్, పవన్‌నాయక్, నాగమణి, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం

**ప్రజాపక్షం/మునగాల:** వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేయడం అభినందనీయమని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ సమీపంలోని ఇందిర ఆనాధవృద్ధాశ్రమంలో చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన వేమూరి యశ్వంత్ చౌదరి ప్రథమ వర్ధంతిం సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్యకార్యమని సంతోషమైన, బాధైన వారి కుటుంబాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా నిరాధరణకు గురై, దిక్కుమొక్కులేని అనాథలకు, వృద్దులకు, వికలాంగులకు అన్నదానం చేయడంలో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రజాస్వామిక జర్నలిస్టుల యూనియన్ గౌరవ అధ్యక్షులు గోలి ఏడుకొండలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రజాస్వామిక జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిఈఓ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోలి ఏడుకొండలు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగం రూపొందించి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తిని అన్నారు.. నేడు దేశంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతుందని ఈ కుల వ్యవస్థను రూపుమాపేందుకు బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తెలగమల్ల దశరథ, అన్నిమల్ల క్రాంతి, చేపూరి అనిల్. బాలరాజు, సిహెచ్ నవీన్, పేరం సుభాష్, వీరుడు వెంకన్న, దార రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజియు డిగ్రీ పరీక్షలు వాయిదా

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 17నుండి మే 15 వరకు జరగాల్సిన డిగ్రీ పరీక్షలను అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ డా ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహణ తేదీలను త్వరలో వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## శ్రీలక్ష్మి కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజారులో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి కోట మైసమ్మ తల్లి ఆలయ 6వ వార్షికోత్సవంను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు తెల్లవారు జాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు, ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి, రైతు కమిటి, ముత్యాలమ్మ కమిటి సభ్యులు ఆవుల రామారావు, సట్టు నాగేశ్వరరావు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, తొట శ్రీను, గంధం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్‌ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మోటకొండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోటకొండూరు మండల కేంద్రంలో 19న మహాలక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి, మోటకొండూర్ టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లివెంకటేష్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్, టిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



## గురుకుల ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఇటీవల విడుదలైన గురుకుల పాఠశాలల ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అన్నారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష కు పాఠశాల నుండి ఐదు గురు విద్యార్థులు రాయగా అందులో ఇద్దరు విద్యార్థులు రౌండ్ వన్ ఫేస్ 1,2 లో సీట్లు సాధించారని తెలిపారు. అందులో ఐతరాజు వర్షిత రాష్ట్ర స్థాయిలో 5416 ర్యాంకు తో చౌటుప్పల్ గురుకుల పాఠశాలలో, అలాగే దాసరి మౌనిక రాష్ట్ర స్థాయిలో 44696 తో ఎల్లందు భద్రాద్రి కొత్తగూడెంలో సీటు సాధించారని తెలిపారు. అలాగే ఎలగపల్లి మోక్ష, నడిమింటి మల్లికార్జున్,మెట్టు యశ్వంత్ రాజ్ ఉత్తీర్ణత సాధించారని, వీరికి కచ్చితంగా సీటు లభిస్తుందని, 5 వ తరగతి లో రౌండ్ వన్ ఫేస్ 3 లో మరి కొంతమంది విద్యార్థులకు కూడా సీటు లభిస్తుందన్నారు. సీటు పొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులు వై మంజులత, కొండ శ్రీనివాస్ బుధవారం అభినందిస్తూ వారికి బహుమతులు అందజేశారు.

## వీధికుక్కల దాడితో రెండేళ్లుగా కోమాలో ఉన్న చిన్నారి

### నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హృదయవిదారక ఘటన

### సహాయం కోసం ఎదురుచూస్తున్న తల్లి



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న సిద్వంతి అనే మహిళ భర్త రెండున్నర ఏళ్ల కింద మరణించడంతో అప్పటినుండి ఆమె ఇద్దరు కుమార్తెలతో పుట్టింట్లోనే ఉంటుంది 2023 ఆగష్టు న తన చిన్న కుమార్తె హారి(7) ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో, నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న సమయంలో రెండో డోసు కుక్కకాటు టీకా వేసిన అనంతరం హారిక వారం రోజుల పాటు జ్వరంతో బాధ పడింది. జ్వరంతో ఉన్నప్పుడే మూడో డోసు టీకా ఇవ్వడం. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో హారికను హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు.హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నప్పుడే హారిక కాళ్లు చేతులు స్పర్శ లేకుండా మారాయి. దీంతో నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా హారిక పూర్తిగా కోమాలోకి వెళ్లింది ఒకటిన్నర ఏళ్ల నుండి నల్లగొండ, హైదరాబాద్‌లో పలు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేదని హారిక తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది. కుక్క కరిచిన గాయం తీవ్రంగా ఉన్నప్పుడే వెంటనే ఇమ్యునో గ్లోబిన్ ఇంజక్షన్ వేయాలని అది వేసి ఉంటే పరిస్థితి ఈ విధంగా అయి ఉండేది కాదని అదివేయకుండా స్థానిక డాక్టర్లు కాలయాపన చేస్తూ మాములు డోస్ యాంటీ రాబిస్ ఇంజక్షన్లు వేశారని దీనితో పరిస్థితి ఈ విధంగా తయారైందని నాడు డాక్టర్లు చేసిన నిర్లక్ష్యానికి నా కూతురు ఇప్పుడు ఉలుకు పలుకు లేకుండా పడి ఉందని, అమ్మా అని కూడా పిలవట్లేదని తెలుపుతూ కన్నీటి పర్యంతమైంది. గతంలో స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి ప్రత్యక్షంగా పాపను చూపించి పరిస్థితిని వివరించడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రభుత్వం స్పందించి వైద్యానికి సహకరిస్తే రుణపడి ఉంటానని హారిక తల్లి సిద్వంతి వేడుకుంటుంది.

## సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలో బుధవారం పట్టణ ప్రజలకు ముందస్తు సమాచారం లేకుండా చండూరు రోడ్లో రోజంతా సమాచారం లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అసలే ఎండాకాలం ఉక్కపోతను భరించలేని పరిస్థితిలో ఆ కాలనీ వాసులంతా రోజంతా ఉక్కపోతతో అవస్థలు పడ్డారు. దనిపై విద్యుత్ అధికారులను సంప్రదిస్తే తమకు సంబంధం లేదు గ్రామపంచాయతీ అధికారులను అడగాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆ కాలనీవాసులు వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులు మాత్రం వీధిలైట్లు ఏర్పాటు చేసే సమయంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేశారని మేము ఉదయం వరకే సదరు పనిని పూర్తి చేశామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉన్న ముందు రోజు ప్రజలకు సమాచారం చేరవేయాలని పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.



## యాదమ్మ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యవసాయ కూలీ యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట మండలంలోని గ్రామానికి చెందిన 15మంది వ్యవసాయ కూలీలు మిరపకాయలు ఏరడానికి ఆత్మకూర్(ఎస్) బొప్పారం గ్రామానికి ఆటోలో వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఫల్టీకొట్టి వ్యవసాయ కూలీ యాదమ్మ మృతి చెందింది. ఈమె మృతదేహాన్ని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని మార్చరికి తరలించగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆమె యాదమ్మ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో ప్రమా దంలో మరణించిన యాదమ్మది ప్రభుత్వ హత్యనే అని అన్నారు. తక్షణమే కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడ్డ వారికి రూ. 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, నాయకులు మల్లు నాగార్జున్ రెడ్డి, ఆశాలత, మద్దెల జ్యోతి పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అక్కెనపల్లి సెక్టార్ పరిధిలోని అమ్మనబోలు గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీల బరువులను పరిశీలించారు. అదేవిధంగా పిల్లల బరువులు తీసి వారి యొక్క పోషణ స్థితి గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు. గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలకు రక్త హీనత గురించి పరిశుభ్రత గురించి మరియు పోషకాహారం గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. పోషణ పక్షంలో భాగంగా కిశోర బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజ లి, అంగన్‌వాడీ టీచర్లు బి రేణుక, ఆర్ విజయలక్ష్మీ , ఆర్ హైమ, బి విజయలక్ష్మీ , జయమ్మ, సునంద,హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోషణపక్షం వేడుకలు

**ప్రజాపక్షం/మోత్కూర్ :** బాల్య దశలో పిల్లలకు సరైన పోషణ ఆహారం అందించడమే వారికి ఆరోగ్యమైన భవిష్యత్తు అందించడం అని సిడిపిఓ జ్యోత్న్న అన్నారు. బుధవారం మోత్కూరు మండలంలోని కొండగట్టు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నాడు పోషణ పక్షం కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లుల పోషణ పై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా వంట ప్రదర్శనను నిర్వహించారు. తనులకు పోషణ హారంపై వివరిస్తూ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ఎలా ఆహారం అందించాలో ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోత్న్న మాట్లాడుతూ బాల్య దశ నుండి పిల్లలకు సరైన పోషణ ఆహారం అందించాలని అలా అందించినప్పుడే వారికి ఆరోగ్యమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తల్లుల్లో సులభంగా లభించే దినుసులతోకూడిన ఆహారాన్ని తయారు చేసి పిల్లలకు ఇవ్వాలని పేర్కొన్నారు. సూపర్‌వైజర్ జ్యోతి పల్లె డాక్టర్ ఏఎన్ఎం. ఆశా వర్కర్. అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.



## భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** నేడు ఉదయం 9:30 గంటలకు జెడ్పిహెచ్ఎస్ ముందు. ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ), ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తుర్కపల్లి మండలంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పను ఫీల్ అసిస్టెంట్ లు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఫీల్ అసిస్టెంట్ల జిల్లా కోశాధికారి జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల మాదిరిగా ఫీల్ అసిస్టెంట్‌లో కూడా ఎఫ్‌టి ఇవ్వాలని 4779 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా ఇంద్రయ్య, మల్లేష్, సుజాత, కళ్యాణి, రవి, హుస్సేన్, రాజు, జయలక్ష్మి, భవాని, మాధవి పాల్గొన్నారు.

## పెండెం శ్రీనివాస్ గురుస్వామికి ఉగాది నంది పురస్కారం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం శ్రీనివాస్ గురు స్వామి 2025 ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం ఉజ్వల సంస్థ ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులకు, వివిధ రంగాల్లో సేవలకు గాను పెండెం శ్రీనివాస్ గురు స్వామికి గోసేవ, ఆధ్యాత్మిక సేవకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ప్రముఖ జ్యోతిష్య సంఖ్యాశాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ, కేరళ జోతిష్యపండితులు శివనరసింహన్ తాంత్రి లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి, సంస్థ ప్రతినిధి సతీష్ యాదవ్, మహాశాస్త్రసేవాసంస్థ చైర్మన్ సూదగాని రాజుగురు స్వామి పాల్గొన్నారు. తుర్కపల్లి మండల వాసికి ఉగాది నంది పురస్కారం రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు.



## ప్రభుత్వమిచ్చే మద్దతు ధర పొందాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొలువును కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వమిచ్చే మద్దతు ధర పొందాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్న రావుల పెల్లి గ్రామంలో ఐకెపి పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం పంట రుణాలతో పాటు సన్నబియ్యానికి రూ.500 బోనస్ అందిస్తుందని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరము రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన తెలిపారు. ప్రస్తుత సీజన్లో ప్రభుత్వం అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాల కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి సింగ్, కొలిచెరిమల శ్యామ్, ఏపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొలను సత్యమని, గూడూరు మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాదేవ్ రెడ్డి, సివిల్ సప్లై డిటి నర్సింగరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం కేంద్రాల ఏర్పాటు అభినందనీయం



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండలంలో ఏర్పాటు చేసిన అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టిఆర్ ఫౌండేషన్ సహకారంతో చలివేంద్రం కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పిఏసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మావెంకన్న అన్నారు. బుధవారం గుండ్రపల్లి ,బంగారిగడ్డ ,కస్తాల , కొండాపురం ,మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో గల చలివేంద్రం కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ కోడి సుష్మావెంకన్న , టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డి , ఏఓ చంద్రిక ప్రారంభించారు. టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన నాకు రైతులు పడే బాధలను కళ్లారా చూశానని వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు అనారోగ్యాలకు గురికాకుండా, డీహైడ్రేషన్‌తో బాధపడకుండా చల్లని సురక్షితమైన త్రాగునీరును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏఓ చంద్రిక మాట్లాడుతూ రైతులకు టిఆర్ ఫౌండేషన్ ద్వార కొనుగోలు కేంద్రాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాస్ , డైరెక్టర్ కట్ట భిక్షం , కొనుగోలు నిర్వాహకులు పాల్వాయి అమరేందర్‌రెడ్డి, శ్రీమతి లక్ష్మి , భూతరాజు ఫణికుమార్ , ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, ఇరిగి రామకృష్ణ , రాజు, రఘు ,సైదులు , రవి , దిలీప్ , నర్సింహ్మా పాల్గొన్నారు.

## సదస్సును విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 20న త్రిపురారం మండలం అనుముల లక్ష్మీ నరసింహారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగే నాగార్జునసాగర్ నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ అంబటి సోమన్నలు పిలుపునిచ్చారు. సదస్సు కరపత్రాలను బుధవారం స్థానికంగా ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి పతకాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుందన్నారు. అర్బన్‌ప్రాంతాల్లో ఉపాది హామి పథకం అమలు జరిగేందుకు విస్తృతస్థాయి ఉద్యమాలు చేపడ్తామన్నారు. సదస్సుకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ తదితరులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో కాంతారెడ్డి, మెరుగు శ్రీనివాస్, బి.నరేందర్, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 18న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ బుధవారం తెలిపారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హక్కులకై గత 7సంవత్సరాలుగా ఎన్నో సార్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కావున జూన్ 2 వరకు ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు,250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ఏప్రిల్ 21 ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నారు. కావున ఉద్యమకారులు తమ వద్ద ఉన్న ఉద్యమ చరిత్రకు సంబంధించిన ప్రతులను జిరాక్స్ తీసుకొని 18.4.2025 రోజున రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## 19న సదస్సును విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మధ్య భారతంలో ఆదివాసులపై హత్యాకాండను నిరసిస్తూ నల్లగొండ పట్టణంలో ఈనెల 19న ఉమ్మడి ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ సమితి ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమితి సభ్యులు కోరారు. బుధవారం మానవహక్కుల వేదిక నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. మధ్య భారతంలో 18రకాల ఖనిజ సంపద ఉందని కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ఆదివాసీలపై హింసాకాండను ప్రోత్సహిస్తూ తరుముతున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఇట్టి చర్యను ఖండించాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, భిక్షమయ్య, గణేష్, మౌజం హుస్సేన్, రామయ్య, కిరణ్మయి, శ్రీనివాస్, ఖాదర్ ఉన్నారు.

## ఐకెపి సెంటర్ పరిశీలన



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని రెండురోజుల క్రితం వీచిన ఈదురుగాలులు, వర్షానికి ఐకెపి కేంద్రాల్లో ఉంచిన ధాన్యం తడిసి ముద్దకావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అదేశానుసారం మండలంలోని చనుపల్లి, పాలవరం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంట ఈ ఆకాల వర్షాల వల్ల ఇబ్బందులు గమనించి కొనుగోలు కేంద్రాన్ని పొడగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపల్లి వాసు, బుర్రా పుల్లారెడ్డి, బాబునాయక్, దేగకొండయ్య, ఎపిఎం లక్ష్మి , వ్యవసాయ అధికారి అన్వేష్, పంచాయతీ కార్యదర్శులు, మట్టపల్లి రామకోటయ్య, కృష్ణారెడ్డి, మట్టపల్లి నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతం కోసం కృషి



**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేయాలని టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ బడుగుల లక్ష్మయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం చండూరులో పార్టీ నూతన సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేయుటకు సిద్దంగా ఉండాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం హడ్ హక్ కమిటి సభ్యులు ఎండి షరీఫ్ , మునుగోడు నియోజకవర్గం టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్ , మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు గంట అంజయ్య, సాపిడి నర్సింహ్మా, పార్టీ సీనియర్ నాయకులు బోడ భిక్షమయ్య, బొమ్మగాని కృష్ణయ్య, సాయం రాములు , కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** నార్కట్‌పల్లి మండలానికి నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఆర్యవైశ్యుల కమిటీల ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కల్వ సుజాతను ముఖ్య అతిథులు రావాలంటూ నూతన కమిటి సభ్యులు బిళ్ళకంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్ రావు లు బుధవారం ఆహ్వానించారు. ఈనెల 20వ తేదిన నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల, పట్టణ కమిటీ, మహిళ కమిటీల కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వారు తెలిపారు.

# న్యాయవాది మంతాపురం కిషోర్‌పై దాడి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది మంతాపురం కిషోర్‌పై గాంధీనగర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఉగ్గం బుచ్చిరాములు తన అనుచరులతో కలిసి బుధవారం కర్రలతో విచక్షణరహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీలోని 13వ వార్డు గాంధీనగర్ గ్రామంలో పిల్లలమర్రి రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 409, 410లో యాసా రంగారెడ్డి, పాటి నర్సింహ్మారెడ్డి, వంగాల శ్రీనివాస్‌లు 15 సంవత్సరాల క్రితం కందాల శ్రీనివాస్ రెడ్డి దగ్గర 10ఎకరాల భూమి కొనుగోలు చేసి వెంచర్ చేశారు. దీనిలో న్యాయవాది కిషోర్ కుమార్ 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. గాంధీనగర్‌కు చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఉగ్గం బుచ్చిరాములు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ భూమి తనదేనంటూ అనేకమార్లు కబ్జాకు ప్రయత్నించాడు. దాదాపు 200 మంది ఆ భూమిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తిరగబడ్డారు. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టును కూడా ఆశ్రయించారు. భూమి తనదేనంటూ బుచ్చిరాములు, అతని కుమారుడు మరో 30 మంది అనుచరులతో సర్వేయర్‌ను తీసుకవచ్చి పోలీసు కాపలా ఏర్పాటు చేసి సర్వే చేస్తుండగా విషయం తెలుసుకున్న ప్లాట్ల కొనుగోలుదారులు బుధవారం అడ్డుకున్నారు. కోర్టులో ఉన్న భూ వివాదం పరిష్కారం కాకముందుకే సర్వే ఎలా చేస్తారంటూ సర్వేయర్‌ను ప్రశ్నించడంతో స్థానిక తహసీల్దార్‌కు విషయాన్ని తెలియపరిచి వెళ్లిపోయ్యాడు. నీ వల్లనే సర్వే ఆగిపోవడంతో పాటు అందరు తిరగపడుతున్నారని ఆగ్రహించిన బుచ్చిరాములు ఆయన కుమారుడు, అనుచరులు కర్రలతో న్యాయవాది కిషోర్‌పై విచక్షణరహితంగా దాడి చేశారు. అక్కడున్న కొంత మంది కలగజేసుకొని వారి దాడి నుండి కిషోర్‌ను తప్పించారు. తనపై జరిగిన దాడిపై ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాయపడ్డ అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. దాడికి పాల్పడ్డ బుచ్చిరాములుపై గతంలో హత్యాయత్నం కేసుతో పాటు భూ వివాద కేసులు ఆయా పోలీస్ స్టేషన్‌లో నమోదై ఉన్నాయి.

# కిషోర్ కుమార్‌పై దాడిచేసిన నిందితులను శిక్షించాలి


### బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** న్యాయవాది ఎం కిషోర్ కుమార్‌పై దాడి చేసిన గాంధీనగర్ మాజీ సర్పంచ్ ఉగ్గం బుచ్చిరాములు, ఆయన కుమారుడు, అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షపడేలా చూడాలని సూర్యాపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, న్యాయవాదులు వసంత సత్యనారాయణ పిళ్లై, బాణాల విజయ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుచ్చిరాములు దాడిలో గాయపడ్డ న్యాయవాది కిషోర్ కుమార్‌ను పరామర్శించిన వారు అనంతరం మీడియాతో మాట్లాడారు. కిషోర్ కుమార్ 2018లో గాంధీనగర్‌లోని పిల్లలమర్రి శివారు సర్వే నెంబర్ 409,410లో 200 గజాల భూమి కొనుగోలు చేశాడన్నారు. ఇతనితో పాటు మరో 200మంది వరకు ఉన్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ ఉగ్గం బుచ్చిరాములు ఇటీవల కాలంలో భూమి తనదంటూ ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. ప్లాట్లు కొనుగోలుదారులకు ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వ సర్వేయర్‌తో పోలీసు పహార మధ్య సర్వే చేయిస్తుండగా విషయం తెలుసుకున్న కిషోర్ తోపాటు మరికొంత మంది అక్కడికి వెళ్లి అడ్డుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా ఏకపక్షంగా కోర్టు వివాదంలో ఉన్న భూమి మీదకు వచ్చి సర్వే చేయడం ఏంటని సర్వేయర్‌ను ప్రశ్నించగా అక్కడి నుండి వెళ్లిపోయారని చెప్పారు. ఇదే విషయం తహసీల్దార్‌కు చెప్పగా మరో వారం రోజుల్లో నోటీసులు జారీ చేసి సర్వే చేయిస్తామని చెప్పారని దీంతో కోపోద్రిక్తులైన బుచ్చిరాములు, ఆయన కుమారుడు, మరో 30మంది అనుచరులు దీనికి అంతటికి కిశోరే బాధ్యుడంటు కర్రలతో దాడి చేయడం విచారకరమన్నారు. తక్షణమే దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట ప్రకారం భూ వివాదాలు పరిష్కరించుకోవాలని, కానీ దాడులకు పాల్పడడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాంద్ర మల్లయ్య, వీరేష్ నాయక్, అబ్దుల్ లతీఫ్, కంచర్ల సతీష్, రాచకొండ యాదగిరి, సందీప్, రాధాకృష్ణ, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**-ఇద్దరు మావోయిస్టులు మృతి**
**-మృతులపై రూ.13 లక్షల రివార్డులు**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బుధవారం తెల్లవారు ఝామున చోటు చేసుకున్న ఎదురు కాల్పుల్లో ఇద్దరు కీలక మావోయిస్టులు మృతి చెందారు. వివరాల ప్రకారం, ఆ రాష్ట్రంలోని కొండాగావ్‌నారాయణపూర్ జిల్లా సరిహద్దున మావోయిస్టులు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు భద్రత బాలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కిలాం బుర్గాం అటవీ ప్రాతంలో మావోయిస్టులు తారసపడటంతో లొంగిపోవాలంటూ బలగాలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య అదే ప్రాంతంలో నాలుగు గంటల పాటు ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులు ప్రభుత్వానికి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు హల్దార్, రేంలాల ఉన్నారు. వీరిలో ఒకరిపై రూ.8 లక్షలు, మరొకరిపై రూ.5 లక్షల రివార్డు ఉంది. సంఘటన స్థలం నుండి మృతదేహాలతో పాటు ఏకే 47, పేలుడు పదార్థాలు, మందుగుండు సామాగ్రిని పోలీసు బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. ఇంకా అడవుల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న వేటలో పోలీసులు గత కొంత కాలంగా పై చేయి సాధిస్తున్నారు. 2026 మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్రహోమ్ మంత్రి అమీత్ షా చెప్పినట్లుగా ఏరివేత వేట ముమ్మరం కావడంతో పాటు మావోయిల్టు స్థావరాలపై నిఘా పెరిగింది. మరో ప్రక్క శాంతి చర్చలకు తాము సిద్ధమే అంటూ షరతులతో కూడిన లేఖను మావోయిస్టు శాంతి చర్చల కమిటీ పంపినప్పటికీ ఆ షరత్తులను కేంద్రం సూచనా ప్రాయంగా తిప్పికొట్టిన విషయం విధితమే. ఆయుధాలను వీడి అరణ్యంలో నుండి బయటకు వస్తే తప్ప చర్చలు అర్థవంతం అవుతాయని, సాయుధులుగా ఉంటూ చర్చలంటే ఎలా అంటూ కేంద్రం చెప్పకనే చెప్పింది. వందలాది మంది సాయుధ మావోయిస్టులు నేలరాలుతున్న వేళ ఇటు చర్చలకు తావిస్తారా, లేకా యుద్దోన్ముకులుగానే ముందుకు సాగుతారని అనే విషయం అంతుపట్టకుందా ఉంది.



## పట్టురు అంజయ్యకు పరామర్శ

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీలోని పట్టురు అంజయ్యను శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పరామర్శించారు. గత పది రోజులు క్రితం మోత్కూ ర్‌లో రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో అంజయ్య కాలుకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స పొందుతూ కోలుకొని మంగళవారం రాత్రి ఇంటికి చేరుకున్నాడు. బుధవారం రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మి నరసింహా రెడ్డి అతని ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు పి.స్వామిరాయుడు, కార్పోతుల శ్రీను, ఉయ్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను అణిచివేస్తున్నారు




**ప్రజాపక్షం/మోత్కూర్ :** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో బుధవారం సదర్శపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిశాల అనిల్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అణచివేస్తూ అవమానపరుస్తూ పరిపాలన చేస్తుంది ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సదర్శపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల భాస్కర్, సోషల్ మీడియ ఇంచార్జులు బందెల రవి, పాలోజు శేఖర చారి, తీగల చంద్రయ్య, పర్రెపటి పరిమేష్, గొట్టే మధు, తీగల యాదయ్య, పర్రెపటి చిన్న బిక్షం,రాజుల బుచ్చినర్సు, పర్రెపటి యాదయ్య, తీగల రామచంద్రు, తీగల సోమయ్య, తీగల ఎల్లయ్య, దొండ బిక్షమయ్య, అల్లే యాదయ్య, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు పెంచాలి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులకు వికలాంగులకు ఆసరా పెన్షన్లను వెంటనే పెంచాలని కొత్త పెన్షన్ను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వృద్ధుల పెన్షన్ పెంపు మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కాలం గడిచినా అమలు చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వృద్ధులకు రూ.4000 వికలాంగులకు రూ.6000కు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పటివరకు నిలబెట్టుకోలేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వాలు అండగా ఉండాలని ఆయన కోరారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు దాడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

## గడువు పెంపుపై హర్షం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు స్వీకరించు ఆఖరి గడువు తేదిని ఈ నెల 24 వరకు పొడగించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నార్కట్‌పల్లి మండల కుమ్మరి సంఘం ప్రధానకార్యదర్శి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ,బీసి , మైనార్టీల్లో ఆర్థికంగా వెనుకబడిన యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చిందని, ఈ స్కీం ద్వారా అర్హులైన ప్రతి నిరుద్యోగికి రుణాలు అందజేయడం వల్ల వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసను కల్గింస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు

## కలెక్టర్ జితేష్ వి పాటిల్






**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో రహదారులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళికలు రూపొందించి రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసిలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి రవాణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ నిడివి గల జాతీయరహదారులతో పాటు ఆర్అండ్‌బి, పంచాయితీ రహదారులు ఉన్నాయని, వాటిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే తక్షణమే చికిత్స నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున రూపొందించాలని డిఎంహెచ్ఓను ఆదశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి, పంచాయితీ రాజ్, ట్రాన్స్‌పోర్టు, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆస్పత్రులకు తీకుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, ఆస్పత్రులను ఎంపిక చేయాలన్నారు. అంబులెన్స్, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా రహదారులపై బోర్డులతో పాటు రేడియం స్టిక్కర్లు, జీబ్రానైన్లు, స్టాపేజీలు వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్నందున రహదారి ప్రమాదాలు నానాటికీ అధికమవుతున్నాయని, వాహనాలు కండీషన్లో లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు అధికమవుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రహదార్లపై ప్రమాదమైన మలుపులులో ఉన్న చెట్లను తొలగించాలని, విద్యుత్ లైను తొలగించేలా చూడాలన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, ఆర్అండ్బి అధికారులు వెంకటేశ్వర రావు, పంచాయితీ రాజ్ ఇఇ శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరా చారి, పంచాయితీ అధికారి చంద్రమౌళి, డిసిహెచ్ఎస్ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీస్ నిఘా

## - అంతా బాధ్యతగా విధులు నిర్వహించాలి
## - ఎస్‌పి రోహిత్ రాజ్



**ప్రజాపక్షం/భద్రాచలం :** క్రికెట్ బెట్టింగ్‌లు, గంజాయిఅక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా పెట్టాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. బుధవారం కొత్తగూడెంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కాన్ఫిరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారికి న్యాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా చూడాలన్నారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. 100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే, అధికారులు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు తలెత్తకుండా అనుమానా స్పందగా సంచరించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నాను. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలాకు కారణమయ్యే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉద్యోగ విషయంలో చక్కటి ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసించారు. ఈ సమావేసంలో భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లెందు డిఎస్‌పి చంద్రభాను, కొత్తగూడెం డిఎస్‌పి రెహమాన్, పాల్వంచ డిఎస్‌పి సతీష్ కుమార్‌తో పాటు జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలకు ప్రతి రూపం గాలం రామకృష్ణ



**ప్రజాపక్షం/మణుగూరు:** సంస్థ ప్రగతి కోసం కష్టించి పని చేయడం క్రమశిక్షణ, పట్టుదల, ఓర్పు, నేర్పు ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఓ సి 2 బేస్ వర్క్ షాప్ లో సీనియర్ మెకానికల్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహించే గాలం రామకృష్ణ నిరూపించి ఏరియాలో ఉన్న కార్మికులందరికి స్ఫూర్తి దాయకంగా నిలిచారని ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. బేస్ వర్క్ షాప్ లో సీనియర్ మెకానికల్ ఫోర్ మెన్ గా విధులు కొనసాగిస్తూనే సంస్థ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని విధుల పట్ల అంకితభావం చిత్త శుద్ధి ప్రదర్శిస్తూ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరీక్షకు హాజరై అత్యంత ప్రతిభ కనబరచి నేడు మణుగూరు ఏరియా లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ కు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. పదోన్నతి వచ్చిన సందర్భంగా బుధవారం ఆయన తోటి ఉద్యోగులందరికీ బోజనాలు ఏర్పాటు చేసి సంతోషం వ్యక్త పరిచారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా పదోన్నతి సాధించిన సందర్భంగా ఏరియా టిబిజికెయస్ నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఉద్యోగం ద్వారా అర్థిక క్రమశిక్షణ పాటిస్తూ పట్టుదలతో వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దే తీరు ఏరియా కార్మికులకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన కుమారుడు, కుమార్తె ఇద్దరు కూడా ఇటివల విడుదలైన ఐఐటి ఫలితాల్లో 98 శాతం మార్కులతో అత్యంత అద్భుతమైన ప్రతిభ కనబరచి దేశంలోనే ఉన్నత ప్రమాణాలు కలిగిన కళాశాలకు ఎంపిక కావడం కూడా గొప్ప విషయం అని ఇలాంటి ఉన్నత లక్ష్యాలు కలిగిన ఉద్యోగులు సంస్థ నందు పని చేయడం ఇతర కార్మికులకు మార్గదర్శకం అని ఆయన సంస్థకు అందించే సేవలు వారంత కొనియాడారు. ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్ కుమార్, రామచారి, పీక నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19న జిపిఒల విధి విధానాలపై సెమినార్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గ్రామ పాలన ఆఫీసర్స్ (జిపిఓ) విధి విధానాలపై ఈనెల 19న ఖమ్మంలో సెమినార్ నిర్వహించనున్నట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ వ్యవస్థకు కొత్త రూపం ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టంలోని అంశాలను భూ భారతి చట్టం నిర్వహణలో గ్రామస్థాయి ఆఫీసర్లుగా ఉండే జిపిఓలకు అవగాహన కల్పించేందుకు ఈ సెమినార్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సెమినార్‌లో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రముఖులు హాజరై భూ భారతి చట్టంపై, విధి విధానాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని జిపిఓలుగా రావడానికి ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు, విఆర్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన పొందాలన్నారు. భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన, విఆర్ఓల విధులు, బాధ్యతలపై అవగాహన, విలువలు మనం పాటించాల్సిన పద్దతులు, మానవ సంబంధాలు, పని (విధులు), ఉద్యోగులు, సర్వీస్ రూల్స్, హక్కులపై ఈ సెమినార్‌లో అవగాహన కల్పించనున్నట్లు గరికె ఉపేంద్రరావు తెలిపారు.

# రాజులదేవరపాడులో మా ఇంటి మణిదీపం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాజులదేవరపాడు గ్రామంలో దద్దుకూరు అనీల్, జ్యోతిల కుమార్తె భవ్యశ్రీకి 21వరోజు ఉయ్యాల వేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి మా ఇంటి మణిదీపం ప్రశంసాపత్రాన్ని అందచేశారు. అనంతరం తాతయ్య, నాయనమ్మలకు శాలువాలతో సత్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలు, పోషకాహారాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ అబ్దుల్ అలీం, ఎంపిడిఓ సురేంద్ర, పిఎస్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, ఎసిడిపిఓ కృష్ణశ్రీ, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, గ్రామదీపికలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మార్కెట్ సరుకుగా చేస్తున్న ప్రభుత్వాలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మే 7 నుండి మే 31 వరకు హైదరాబాద్‌లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యూ పాల్వంచ డివిజన్ కార్యదర్శి టీ దుర్గ, పివైఎల్ జిల్లా కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రగతి శీల మహిళా సంఘం, ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 7 నుండి 30వ తారీఖు వరకు జరిగే అందాల పోటీలను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నాడు ములకలపల్లి మండల తహసీల్దార్ జి పుల్లారావుకి అందాల పోటీలను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ, పివైఎల్ డివిజన్ నాయకులు పద్దం లక్ష్మణరావు, ఓరుగంటి శ్రీను, కురసం ముకేష్, మండల నాయకులు ఈసం శివ, వెలకం వెంకటేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె, గొర్రెల మృతి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో మామిడి తోట వద్ద బుధవారం ఉదయం 11 గంటల సమయంలో మేతకు వెళ్లిన పాడి గేదెలలో ఒకటి అకాల వర్షానికి నేలకు వంగిన విద్యుత్ తీగలు తాకడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గొర్రెలు మహబూబ్‌నగర్ కు వారికి చెందిన ఐదు గొర్రెలు అక్కడి కక్కడే మృతి చెందినట్లు బుధవారం రైతు ఏలూరి వెంకట రామయ్య తెలిపారు. రైతు కల్లూరు లోని పోలీస్ స్టేషన్‌లో, పశువైద్యాధికారి మమతకు, తహశీల్దార్ కు, విద్యుత్ శాఖ అధికారికి సమాచారం అందించారు. పాడి గేద విలువ రూ. 70,000 ఉంటుందని రైతు తెలిపారు.